# 5

# ఒక చివరి మందలింపు

# (3:17, 18)

**[17]ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పుబోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి. [18]మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంతదినము వరకును మహిమ కలుగును గాక. ఆమేన్.**

పేతురు తన పాఠకులను సామాన్యంగా మృదువైన మాటలతో సంబోధిస్తూ తన పత్రికను మొదలుపెట్టాడు. క్రీస్తు యొక్క అపొస్తలుడై యుండటానికి ఆయనకుగల ప్రామాణికమైన పరిచయ పత్రముల గూర్చి వారికి జ్ఞాపకం చేసాడు. అతని జ్ఞానమునకు మూలాధారము ప్రభువునందున్నదని వారికి అభయమొసగాడు. మొదటి పత్రిక ద్వారా వారు వినిన సందేశం దేవుని గూర్చిన అసలైన జ్ఞానమై యుండింది. అటుతరువాత, సంఘములను విభజిస్తూ వాటిని నాశనము చేయుచుండిన అబద్ధ బోధకులవైపు ఈ అపొస్తలుడు తన దృష్టిని మళ్లించాడు. ఇక్కడ, ఈ పత్రిక ముగింపులో, అతడు మరియు అనితో పాటు తన పాఠకులు ఎరిగియుండిన విషయాన్ని మరొక పర్యాయం జ్ఞాపకం చేసికొనడం అతడు చేసిన యుక్తమైన పనయ్యింది. ఆయన ఈ క్రైస్తవులకు తన పత్రికను రచించాడు గనుకనే, వారు హెచ్చరింపబడినవారయ్యారు. అబద్ధ బోధకులు గురాగతమైన స్వాధికార ఘోషణలు చేసారనియు, మన ముందు కూడ చేస్తుంటారనే విషయాన్ని వారు అంతకు పూర్వం ఎరిగియుండిరి. పాఠకుల వంతుకు, పేతురు వారికి అబ్బజేసిన అదే జ్ఞానంలో అభివృద్ధిచెందాల్సిన అవసరం ఎంతైనా ఉండింది.

**వచనము 17.** పేతురు పత్రిక, మామూలు మాటలకు, భావాలకు అందని ప్రబంధము కాదు. ఆయన తానెరిగిన మరియు తాను ప్రేమించుచుండిన ప్రజలకు తన పత్రికను రచించాడు. సాటి క్రైస్తవులు ఆయనకు **ప్రియులైనవారై** యుండిరి. ఈ అపొస్తలునికి ఒక నిర్దిష్టమైన కార్యక్రమముగాని, ఇదే పనిగా నూరి పోయలనే విషయంగాని, సంపాదించుకొనాల్సిన లాభంగాని ఏదీ లేకుండింది. వారు **నీతివిరోధుల తప్పుబోధవలన తొలిగింపబడి, వారు కలిగియుండిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండునట్లు కాచుకొనవలెనని** ఆయన వారికి తన పత్రికను రచించాడు. "నీతి నివసించు" నూతన ఆకాశము మరియు నూతన భూమిలో ఈ క్రైస్తవులు తనతో కూడ పాలుపంపులుగలవారై యుండవలెనని ఆయన ఆశించాడు (3:13). తన ఈ పత్రిక సందేశమంతా కూడ ఇదే. వారు **ముందుగా** తెలిసికొని **పడిపోకుండా కాచుకొని యుండునట్లు** ఆయన తన పత్రికను రచించాడు క్రీస్తును అంగీకరించి ఆయన యొద్దకు రావడం ఒక ఎత్తైతే, క్రీస్తునందు విశ్వసనీయమైనవారముగా జీవించడమనేది మరొక ఎత్తు అనే విషయాన్ని పేతురు అర్థం

చేసుకున్నాడు. తన పాఠకులు దేవుని కృపలో **నుంచి పడిపోకుండవలెనని** ఆయన ఆందోళన చెందుచుండెను.

క్రైస్తవ నాయకుడైనవాడు, "అబద్ధ బోధకులతో" వ్యవహరించడం కంటె కొన్ని కార్యభారాలు అతనికి కష్టమైనవిగా ఉంటాయి (2:1). ఇట్టి సందర్భములలో వారు అక్కడ లేరన్నట్టుగా నటించడానికి అనేకులు ప్రయత్నిస్తారు. క్రైస్తవుడై యుండటానికి అవసరమైందెల్లా, విశ్వాసపాత్రమే. సత్యమనేది సాపేక్షమైన (సంబంధవాచకమైన) సంగతై యున్నది; సత్యమనేది, సత్యము ఏమైయుండవలెనని ఒకడు అర్థంచేసుకుంటాడో, అదే వానికి సత్యమవుతుంది. ఒకరికి సత్యంగా అగుపించేది, అనిపించేది మరొరికి కచ్చింతంగా సత్యమై యుండనవసరం లేదు. సంబంధిత వాదనలు మనమందరము ఎన్నో వింటుంటాము. అవి రెండు వేల సంవత్సరముల క్రితం గ్రీకులు మరియు రోమనులు కలిసి వాసం చేయుచుండిన సమయంలో ఎంత విస్తృతమైనవై యుండినవో, ఈనాడు ఇరవై ఒకటవ శతాబ్దంలోని పాశ్చాత్య సంస్కృతిలో సహితం అంతే విస్తృతంగా ఉన్నాయి.

ఆధ్యాత్మిక వందనముగల నాయకుల చేత నడిపింపబడుతు, వారి శ్రోతలకు మంచి వినోదాన్ని మరియు సౌభాగ్య సమృద్ధి, ఆరోగ్యం, మరియు ఐశ్వర్యమునకు సంబంధించిన "నిశ్చయాత్మకమైన" సందేశాలను అందజేస్తున్న మహా సంఘాల లోకంలో అమెరికా దేశవాసులు జీవిస్తున్నారు. సరికదా, ప్రజలు ఇష్టపడుతున్నది కూడ ఇదే. అంతా నిశ్చయాత్మకమే, అంతా ఆనందదాయకమే. సంబంధిత అనుచరులు చేరేవారు చేరుతూ వుంటే, వెళ్లిపోయేవారు వెళ్లిపోతూనే ఉన్నారు. ప్రజా సంబంధాలకు సంబంధించిన ఏ సమస్యనైనా యాజమాన్యం చూసుకుంటుంది. నిశ్చయాత్మకమైన "ఆత్మసంబంధమైన" అనుభవమే. ఈ లెక్క ప్రకారం "నిశ్చయాత్మకమైన సందేశములను" ఆశించువారి జాబితాలో పేతురు రాసిన పత్రిక పనిచేయదు. అందుకే ఆయన తన పాఠకులను క్రీస్తు నుంచి పెడదారి పట్టించుచుండిన "తప్పు బోధవలన తొలగింపబడినవారి" గూర్చి హెచ్చరించాడు; వారు దారి తొలగి వెళ్లకూడదని ఆయన వారిని విన్నవించుకుంటున్నాడు. అత్యధిక అంచనాల మేరకు, ఈ రెండవ పత్రికలో "వ్యతిరేకార్థము" ఎక్కువగా ఉండింది.

"తప్పుల" గూర్చి తెరచి మాటలాడటానికి అపొస్తలుడు ఏ మాత్రమును భయపడుట లేదు. అబద్ధ బోధకులతో పోరాడటానికి, యేసు క్రీస్తు యొక్క అపొస్తలుడై యుండుటకుగల తన హోదాను (1:1) ఆయన ఆధారం చేసుకుంటున్నాడు. ఆధునిక క్రైస్తవులు, ఏ పొరపాటును ఎదుర్కొనవలసి వచ్చిననూ, సమర్థవంతంగా ఎదుర్కోడానికి వారికి లేఖనాలు మూలాధారములై యుంటున్నవి. కయ్యానికి కాలు దువ్వే మనస్తత్వం మంచి కార్యము కాదు. అట్లయినప్పటికిని, పేతురు రాసిన రెండవ పత్రిక ఇలాంటి భావం గలదై యున్నది. వారు తమ **స్థిరమనస్సును** విడిచి పడిపోయే ప్రమాదమున్నదని రక్షింపబడిన వారిని హెచ్చరించుట కంటె, నశించుచున్నవారికి క్రీస్తు సువార్తను చెప్పడం, వ్యక్తిగతంగా అది ఎక్కువ సంతృప్తిని సమకూర్చునదై యుంటుంది. తరచుగా, ఇటువంటి హెచ్చరికలు పెడచెవిని పెట్టబడుచుండును కొన్నిసార్లైతే మనము విశ్వసనీయమైనవారమై యుండాలంటూ చేయబడు విన్నపాలు ఘర్షణలకు దారితీస్తాయి. ఇది ఇంత కష్టసహితమైన కార్యమై యుండినప్పటికిని, పేతురు దానిని చేపట్టాడు. వారు స్థిరులునై యుండాలని ఆయన తన పాఠకులను బతిమాలుతున్నాడు. "వారికి ఏదో ఒక ప్రత్యేకమైన ప్రత్యక్షత బయలుపర్చబడిందని, వారి

జ్ఞానమునకు ఏదో ఒక ప్రత్యేకమైన మూలాధారమున్నదని స్వాధికారంతో చెప్పుకొనెడి ప్రతి ఒక్కరి మాటలు వినవద్దు" అని ఆయన వారిని విన్నవించుకున్నాడు.

అబద్ధ బోధలకు విరుగుడు, జ్ఞానం. విశ్వాసులు, వారి "స్థిరత్వములో" నిలిచియుండవలసిన వారైనట్లయితే, వారు జ్ఞానముగలవారై యుండాలి. వారు విశ్వసిస్తున్న విషయమేమిటో, ఆ విషయాన్ని ఎందురు విశ్వసిస్తున్నారో ఎరిగియుండవలెను. లేఖనములలో బయలుపరచబడిన జ్ఞానంలో వారు తమ్మునుతాము నిమగ్నులైపోవాలి. సంఘమును గూర్చిన సిద్ధాంతము దాని తెరచాపను నడిపించు గాలియై యున్నది. సంఘ సిద్ధాంతముతో నిర్లక్ష్యవిధానంలో వ్యవహరించ కూడదని మనము "ముందుగా" హెచ్చరింపబడి యున్నాము ఉత్సాహంతో నిండియున్న విశ్వాసిని జ్ఞానము విశ్వసనీయత లోనికి నడిపిస్తుంది; ఉత్సాహంతో నిండియుండి జ్ఞానములేని క్రైస్తవులు దుర్భరమైన దుర్ఘటనను ఎదుర్కోడానికి దగ్గర్లో ఉంటున్నారు.

**వచనము 18**. పేతురు పలుకుతున్న ముగింపు పలుకులు క్రైస్తవ మందలింపునకు ఒక మంచి నమూనా మాటలై ఉన్నాయి. **అభివృద్ధి పొందుడి**, అని ఆయన చెప్తుతున్నాడు. క్రైస్తవ ప్రయాణం ఎల్లప్పుడు ఊర్ధ్వ దిశగా పైకెక్కుతున్నదై ఉండాలని పేతురు చెప్పడం ఇది మొదటిసారి కాదు. 1:5–8లో అపొస్తలుడు క్రైస్తవ సద్గుణముల జాబితాను నివేదించిన సందర్భంలో, ఆయన అభివృద్ధికి పిలుపునిచ్చాడు. ఒక సద్గుణమును మరొక సద్గుణముతో కలుపుచుండిన క్రమంలో, ఆయన "అమర్చుకొనుడి" అనే మాటను ప్రయోగించాడు. తన పాఠకులు అలవర్చుకొనవలెనని పేతురు వారిని విన్నవించుకొనిన లక్షణాలలో "జ్ఞానము" ఒకటి, "దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" అంటూ ఈ పత్రిక ప్రారంభ పలుకుల్లోనే ఆయన ప్రార్థించాడు (1:2–3). ఈ పత్రిక యొక్క చివరి వచనంలో కూడ అపొస్తలుడు "జ్ఞానము" దిశగా మళ్లుట సముచితమైన సంగతై యున్నది.

అభివృద్ధి పొందవలెనను మందలింపులో **మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన జ్ఞానము మరియు కృప** చేర్చబడినవి, కాని ఈ రెండింటి నడుమ సూక్ష్మమైన తేడా ఉన్నది. కృప అనేది ప్రభువు చేత ప్రదర్శింపబడుతుంది. అది కృతజ్ఞతతో స్వీకరింపబడాల్సిన విషయమై యున్నది. క్రీస్తు కృపను అనుగ్రహిస్తాడు; క్రైస్తవుడు, జ్ఞానము వెంటబడుతాడు. చర్చింపబడు అంశం "కృప" అయనప్పటి కంటె అది "జ్ఞానము" అయనప్పుడు, అభివృద్ధిపొందవలెనను మందలింపు ఎక్కువ సముచితమైనదై యున్నట్టు అగుపిస్తుంది. పేతురు భావం కూడ ఇదే అయియున్నట్టు విదితమవుతుంది: విశ్వాసులు యేసు క్రీస్తు నందు విశ్వసనీయంగా జీవించినప్పుడు వారికి ఆయన అనుగ్రహము విరివిగా అనుగ్రహింపబడుతుంది. కృపను గూర్చి మనము పౌలు పత్రికలలో కనుగొనునటువంటి సాంకేతికపరమైన నిర్వచనం పేతురు మనస్సులో లేదు. పౌలుకైతే, కృప అనేది క్రీస్తునందు రక్షణను కల్పించడానికిని, కల్పించిన దానిని ఆమోదించడానికని దేవుడు చేపట్టిన సాదరమయిన చర్యయై యున్నది ఇట్టి అవగాహన చొప్పున, కృప అనేది క్రియలను అధికమించినదై యున్నది. ఔను, ఒకడు దేవుని కృప చేతనే రక్షింపబడును, మానవుని క్రియల వలన కానే కాదు. గ్రీకు భాషలో అధికాముగా మాటలాడబడుచుండిన ప్రపంచంలో నెలకొని ఉండిన సామాన్య అభిరుచినిబట్టి పేతురు తన పదజాలమును ప్రయోగిస్తున్నాడు.

విశ్వాసులు కృపలో అభివృద్ధి పొందవలెనని ఆయన వారిని విన్నవించుకొనినప్పుడు, క్రీస్తు అనుగ్రహించు అనుగ్రహమును, ఆయన ఆశీర్వాదములను దృష్టిలో ఉంచుకొని ఆయన ఆ పదమును ప్రయోగించాడు. అపొస్తలిక సందేశంలో స్థిరంగా కొనసాగుచుండు వారికి క్రీస్తు తన ఆశీర్వాదములను అనుగ్రహిస్తాడు. ప్రభువు పట్ల వారికుండిన ప్రేమలోను, ఆయన వారికి చేసిన మేలుల గూర్చిన వారి జ్ఞానములోను వారు అభివృద్ధిపొందవలసిన విధంగానే, పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై అభివృద్ధిపొందవలసిన రీతినే, వారు ప్రభువు కృపలో సహితం అభివృద్ధిపొందవలసినవారై యుండిరి.

ప్రభువు "కృప"లో అభివృద్ధిగా ఫలించిన అదే విధమైన ప్రవర్తన, "జ్ఞానము" విషయంలోని అభివృద్ధిగా పరిణమించింది. క్రైస్తవ జీవితం ఎన్నడునూ కదలిక/అభివృద్ధి లేకుండా ఒకే స్థితి/స్థాయిలో నిలుకడైనదిగా నిలియుండదు. జీవమున్న ఒక జీవి వోలె, క్రైస్తవుడు అభివృద్ధి చెందుచుండును లేదా నెమ్మదిగా క్షీణించుచుండును. జ్ఞానమను సుస్థిరమైన పునాదిపై నిర్మింపబడనివారు, ఆధ్యాత్మిక వరదానముగల బోధకుల చేత అందించబడు ప్రలోభపెట్టు ప్రసంగాలకు ఆకర్షితులగుటకు అత్యధికంగా అనువైనవారై యున్నారు. క్రైస్తవ్యమును ఎప్పుడో ఒకప్పుడు, ఏదో ఒక సందర్భంలో అనువింపబడు భావోద్రేక అనుభవాలతో సమానము చేయగోరువారు తమ స్థిరమనస్సులో నుంచి పడిపోయే ఘోరమైన అపాయన్ని ఎదుర్కొంటారు. అందుచేతనే పేతురు ఈ అంశాలను కలిపి ఇచ్చట తన పత్రిక ముగింపులో ఒక్క చోట రాసాడు. "కాచుకొని యుండుడి" అంటున్నాడు. ఒకడు జ్ఞానములో అభివృద్ధి పొందినప్పుడు వాడు "తప్పు బోధ వలన తొలగింపబడి పడిపోకుండునట్లు" మెలకువతో కాచుకొని ఉంటాడు విశ్వసనీయతకు ఇది గాక దగ్గరి దారి లేదు.

ఈ పత్రికలోని ముగింపు స్తుతిగీతం **రక్షకుడైన యేసు క్రీస్తును** స్తుతిస్తూ వున్నది. స్తుతిగీతం ప్రత్యేకించి క్రీస్తును గూర్చినదై యుండుట. అది సాధారణం. సార్వసాధారణంగా, స్తుతింపబడువాడు, తండ్రియైన దేవుడై యున్నాడు. ఇంత చెప్పుకున్న మీదట, క్రీస్తునకు **ఇప్పుడును యుగాంత దినము వరకును, మహిమ కలుగునుగాక** అని చెప్పుతూ పేతురు తన పత్రికను ముగించుటలో ఆశ్చర్యం లేదు. ఈ పత్రిక ప్రారంభం పలుకుల్లో, "మన దేవుని యొక్కయు, రక్షకుడైన యేసు క్రీస్తు యొక్కయు నీతిని" గూర్చి చెప్పుతున్నాడు. క్రీస్తునకు స్తుతిగీతము అర్పించుట, దేవునికి అర్పించుటయే ఔతుంది. యేసు ప్రతి అవగాహనలోనూ దైవికమైనవాడై యున్నాడు. "యుగాంత దినము," "దేవుని దినము," "క్రీస్తు దినము," "ప్రభువు రాకడ దినము," "తీర్పు దినము"నకు సమానమైనదై యున్నది. సమస్త కాలము చిట్టచివరి వాంగ్మూలములో అలుముకొనబడి యున్నది: "ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగునుగాక. ఆమేన్."